08లో ఇండ్-భారత్ పవర్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనే కంపెనీని

చేశారు.

ర్గా ఉదయ్‌రాజ్ పట్వర్ధన్‌ను నియమించింది.

Pennar

# 50 విక్రయ కేంద్రాలు

- రిటైల్ వ్యాపారంలోకి పెన్నార్
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏర్పాటు
- భవన నిర్మాణ ఉత్పత్తుల విక్రయం
- రాయ్ బరేలీలో కోచ్‌ల తయారీ యూనిట్
- సోలార్ ప్యానెళ్ల తయారీలోకి అడుగు
- విస్తరణకు ఈ ఏడాది రూ.100 కోట్ల పెట్టుబడులు



హైదరాబాద్, ఆంధ్రజ్యోతి బిజినెస్

రైల్వే కోచ్‌లు, వ్యాగన్లు, వాహన, ఇతర పరిశ్రమల్లో వినియోగించే భాగాలు (కాంపోనెంట్లు), ట్యూబ్‌ల తయారీ మొదలైన వ్యాపారాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పెన్నార్ ఇండస్ట్రీస్ రిటైల్ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. రూఫింగ్ షీట్లు వంటి భవన నిర్మాణ ఉత్పత్తులను విక్రయించడానికి 'పెన్నార్ బిల్డ్ 360' పేరుతో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు తదితర పట్టణాల్లో ఇప్పటికే పెన్నార్ ఇండస్ట్రీస్ 9 విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరినాటికి మొత్తం 18 కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వచ్చే రెండేళ్లకాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడుల్లో మొత్తం 50 విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కంపెనీ భావిస్తోంది. స్పందనను బట్టి భవిష్యత్తులో ఈ వ్యాపారాన్ని విస్తరించాలని యోచిస్తోంది. థర్డ్ పార్టీతో చేతులు కలిపి గృహ నిర్మాణంలో వినియోగించే హార్డ్‌వేర్ ఉత్పత్తులను కూడా ఈ విక్రయ కేంద్రాల్లో విక్రయించనుంది. వచ్చే రెండేళ్లలో రిటైల్ విక్రయ కేంద్రాల ద్వారా ఏడాదికి రూ.100 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫాజినర్ల తయారీలోకి కూడా అడుగు పెట్టనుంది.

## ఇంజనీరింగ్ సేవలపై దృష్టి

ఇంజనీరింగ్ సేవలపై పెన్నార్ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. స్ట్రక్చరల్ డిజైనింగ్, మెకానికల్ డిజైనింగ్ విభాగాల్లో సేవలు విస్తరించనుంది. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ఇంజనీరింగ్ సేవలను అందించనున్నామని, వచ్చే 3-5 ఏళ్లలో ఇంజనీరింగ్ సేవల ద్వారా రూ.100 కోట్ల టర్నోవరును సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పెన్నార్ ప్రతినిధి తెలిపారు. ఇంజనీరింగ్ సేవలతో పాటు సోలార్ ప్యానళ్ల తయారీలోకి కూడా కంపెనీ అడుగు పెట్టనుంది. ఇప్పటి వరకూ కంపెనీ సోలార్ ప్యానెళ్లను ఉంచే స్ట్రక్చర్లను తయారు చేస్తోంది. త్వరలో సోలార్ సెల్స్‌ను దిగుమతి చేసుకుని ప్యానెళ్లను తయారు చేయనుంది. వీటితోపాటు రాయ్‌బరేలీలోని మోడర్న్ కోచ్ ఫ్యాక్టరీ వద్ద కోచ్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈఆర్ డబ్ల్యూ, సీడీడబ్ల్యూ ట్యూబులను తయారు చేస్తున్న పెన్నార్ ఇండస్ట్రీస్ ట్యూబుల ఉత్పత్తి సామర్థ్యాన్ని నెలకు ప్రస్తుతం 4,000 టన్నులుంది. మరో 4,000 టన్నులకు సామర్థ్యాన్ని సమకూర్చుకోనుంది. చెన్నైలోని ఫ్యాబ్రికేషన్, హైడ్రాలిక్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచాలని భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో విస్తరణకు రూ.100 కోట్ల పెట్టుబడులు పెట్టిన కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా విస్తరణ, కొత్త వ్యాపారాల్లోకి ప్రవేశించడానికి రూ.100 కోట్లు వెచ్చించనుంది. ప్రస్తుతం కంపెనీలో 300 మంది ఇంజనీర్లు పని చేస్తున్నారు. ఈ సంఖ్యను వచ్చే రెండేళ్లలో 500 మందికి కంపెనీ పెంచనుంది. విదేశాల్లో ఇంజనీరింగ్ సేవల కోసం గత ఏడాది (2017)లో ప్రారంభించిన పెన్నార్ గ్లోబల్ కార్యకలాపాలు ఆశాజనకంగా ఉన్నట్లు కంపెనీ పేర్కొంది.

## రెండు నెలల్లో పెబ్స్ విలీనం

అనుబంధ కంపెనీ అయిన పెన్నార్ ఇంజనీరింగ్ బిల్డింగ్ సిస్టమ్స్ (పెబ్స్) విలీనం రెండు నెలల్లో పూర్తి కాగలదని పెన్నార్ ఇండస్ట్రీస్ భావిస్తోంది. సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీల అనుమతులు లభించాయని, అనుమతి కోసం జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేశామని, అవసరమైతే అసాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి వాటాదారుల నుంచి ఆమోదం పొందుతామని కంపెనీ ప్రతినిధి తెలిపారు. విలీన ప్రక్రియ రెండు నెలల్లో పూర్తవుతుందన్నారు.

### ఆదాయంలో 25% వృద్ధి

విస్తరణ, కంపెనీకి లభిస్తున్న ఆర్డర్లు పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆదాయం కనీసం 25 శాతం వృద్ధి చెందగలదని కంపెనీ అంచనా వేస్తోంది. . 2017-18లో పెన్నార్ గ్రూప్ టర్నోవరు రూ.2,043 కోట్లుగా నమోదైంది. రూ.100 కోట్లకు పైగా నికర లాభాన్ని ఆర్జించింది.